# MODEL PAPER

## గణితం - పేపర్

(తెలుగు మీడియం)

తరగతి : 10వ ] (గరిష్ఠ మార్కులు : 100 [సమయం : 2.45 ని॥

విద్యార్థులకు సూచనలు :

1) అన్ని ప్రశ్నలకు సమాధానములు ప్రత్యేక బుక్‌లెట్‌లో మాత్రమే రాయాలి.

2) ప్రశ్నాపత్రంలో నాలుగు విభాగాలు మరియు 33 ప్రశ్నలు ఉండును.

3) సెక్షన్ - IV లో అంతర్గత ఎంపిక ఉండును.

4) సమాధానాలు స్పష్టంగా రాయాలి.

### SECTION - I

సూచన : 1. ఈ క్రింది ఇవ్వబడిన అన్ని ప్రశ్నలకు ఒక పదం లేదా మాటలో జవాబులు రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు. **12x1=12**

1. $\log_{\frac{2}{3}} \frac{27}{8}$ విలువ ఎంత ?

2. 3 మరియు 4 మూలాలుగా కల్గిన వర్గసమీకరణాన్ని రాయండి.

3. $A = \{1, 2, 3\}$ మరియు $\phi = \{\ \}$ అయిన $A \cap \phi$ కనుగొనండి.

4. క్రింది ఇవ్వబడిన ప్రవచనాలలో సరైన జవాబును ఎన్నుకొనండి.

**ప్రవచనం (A) :** సమాన భూమి మరియు సమాన ఎత్తులు కల్గిన శంఖువు మరియు స్థూపం ఘనపరిమాణాల నిష్పత్తి 3 : 1

**ప్రవచనం (B) :** సమాన భూమి మరియు సమాన ఎత్తులు కల్గిన గోళం మరియు శంఖువుల ఘనపరిమాణాల నిష్పత్తి 2 : 1

i) A మరియు B లు రెండూ సత్యం ii) A సత్యం, B అసత్యం

iii) A అసత్యం, B సత్యం iv) A మరియు B లు రెండూ అసత్యాలే

**5.** $\alpha, \beta, \gamma$ లు బహుపది $px^3 + qx^2 + rx + s$ యొక్క శూన్యాలైన, క్రింది వాటిలో సరైన మ్యాచింగ్ ఏది?

A) $\alpha + \beta + \gamma$ ( ) i) $-\frac{s}{p}$

B) $\alpha\beta + \beta\gamma + \alpha\gamma$ ( ) ii) $-\frac{q}{p}$

C) $\alpha\beta\gamma$ ( ) iii) $\frac{r}{p}$


a) A(i), B(ii), C(iii) b) A(ii), B(iii), C(i)

c) A(iii), B(i), C(ii) d) A(ii), B(i), C(iii)

**6.** $x = -2$ రేఖను సూచించి చిత్తు పటము గీయుము.

**7.** రెండు సరూప త్రిభుజాల చుట్టుకొలతలు వరుసగా 24 సెం.మీ. మరియు 18 సెం.మీ. మొదటి త్రిభుజ ఒక భుజం 8 సెం.మీ. అయిన రెండవ త్రిభుజంలో అనురూప భుజం పొడవెంత ?

**8.** క్రింది పటంలో షేడ్ చేయబడిన త్రిభుజ వైశాల్యాన్ని కనుగొనండి.




**9.** sec 16°. cosec 74° – cot 74°. tan 16° విలువ కనుగొనండి.

**10.** 100 మీటర్ల పొడవైన ఒక టవర్ యొక్క నీడ పొడవు $100\sqrt{3}$ మీటర్లు అయిన ఆ సమయంలో సూర్యునితో చేసే ఊర్ధ్వకోణమెంత ?

**11.** బాగా కలుపబడిన 52 కార్డులు గల పేక కట్ట నుండి యాదృచ్ఛికంగా ఒక కార్డును ఎన్నుకొనగా అది ఏస్ లేదా రాజు కాకపోవుటకు సంభావ్యత ఎంత ?

**12.** గడియారంలో నిమిషాల ముల్లు పొడవు 7 సెం,మీ. అయిన అది 1 గంటలో తిరిగిన దూరాన్ని కనుగొనండి.

## SECTION - II

సూచన : 1. ఈ క్రింద ఇవ్వబడిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు **2** మార్కులు. **8x2=16**

13. A = {x : x అనేది 10 కంటె తక్కువైన సరి సంఖ్య}

B = {x : x అనేది 10 కంటె తక్కువైన ప్రధాన సంఖ్య} అయితే

$A \cap B$ ను కనుగొనుము.

**14.** $2x^2 - 4x + 3 = 0$ అనే వర్గ సమీకరణము యొక్క విచక్షణి ఎంత ?

**15.** $\frac{2}{x} + \frac{3}{y} = 13$ మరియు $\frac{5}{x} + \frac{4}{y} = -2 (x \neq 0, y \neq 0)$ అనే సమీకరణాల వ్యవస్థను **a, b** చరరాశులతో కూడిన రేఖీయ సమీకరణాల జతగా మార్చండి.

**16.** $\frac{1}{4}, \frac{1}{16}, \frac{1}{64}, \frac{1}{256}, ........$ పదాలు గుణశ్రేఢిలో వున్నాయని ఏ విధంగా సమర్థిస్తారు ?

**17.** $\cot^2\theta - \frac{1}{\sin^2\theta}$ ను సూక్ష్మీకరించండి.

**18.** (6, 2), (0, 0) మరియు (4, – 5) బిందువులు శీర్షాలుగా కల్గిన త్రిభుజ గురుత్వ కేంద్రాన్ని కనుగొనండి.

**19.** 7 సెం.మీ. వ్యాసార్థముగా కల్గిన వృత్తం కేంద్రం నుండి 25 సెం.మీ. దూరంలో ఉన్న బిందువు నుండి గీయబడిన స్పర్శరేఖ పొడవును కనుగొనండి.

20. క్రింది సన్నివేశంలో గాలి పటం ఎత్తు కనుగొనుటకు తగిన పటాన్ని గీయండి.

***"ఒక వ్యక్తి 'l' పొడవు గల దారంతో కూడిన గాలిపటాన్ని 'α' ఊర్ధ్వకోణంతో ఎగుర వేయుచున్నాడు."***

## SECTION - III

సూచన : 1. ఈ క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.


2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. 8x4=32

21. శూన్యాల మొత్తం – 3 మరియు శూన్యాల వర్గాల మొత్తం 17 గా కలిగిన వర్గ బహుపదిని కనుగొనండి.

22. 7 సెం.మీ. వ్యాసముగా కలిగిన అర్ధగోళం ఘనపరిమాణం మరియు సంపూర్ణ తల వైశాల్యంలను కనుగొనడి. ($\pi = \frac{22}{7}$ గా తీసుకో.)

23. $x^2 + y^2 = 10\,xy$ అయిన $2 \log(x - y) = \log x + \log y + 3 \log 2$ అని నిరూపించండి.

24. క్రింది వెన్ చిత్రాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులు రాయండి.




i) $A \cup B$

ii) $A - B$ లను కనుగొనండి.

25. క్రింది దత్తాంశం యొక్క అంకమధ్యమాన్ని కనుగొనండి.

| xi | 5 | 8 | 10 | 15 | 18 | 20 |
|---|---|---|---|---|---|---|
| fi | 2 | 3 | 5 | 4 | 4 | 2 |

26. $\sqrt{\frac{1 + \sin A}{1 - \sin A}} = \sec A + \tan A$ అని చూపండి.

27. సంచిలో ఒకే పరిమాణం కలిగిన 5 ఎరుపు, 5 ఆకుపచ్చ మరియు 5 తెలుపు బంతులు కలవు. అందులో నుండి ఒక బంతిని యాదృచ్ఛికంగా తీయగా ఆ బంతి ఆకుపచ్చ, ఎరుపు లేదా తెలుపు రంగు వచ్చే సంభావ్యతలు సమసంభవాలా? కాదా? సమర్థించండి.

28. 3 సెం.మీ. వ్యాసార్థముతో వృత్తాన్ని గీచి, వృత్త పరిధిపై బిందువు 'P' ను గుర్తించి దానిగుండా పోయే స్పర్శరేఖను గీయండి.

## SECTION - IV

సూచనలు :- **1)** ఈ క్రింది అన్ని లెక్కలను చేయుము.

**2)** ప్రతి లెక్కకు 8 మార్కులు. 5x8=40

**3)** ప్రతి లెక్కకు అంతర్గత ఎంపిక ఇవ్వబడినది.

29. a) $\sqrt{5} + \sqrt{7}$ అనేది ఒక కరణీయ సంఖ్య అని నిరూపించండి.

(లేదా)

b) ఒక బొంగరం, అర్ధగోళంపై ఒక శంఖువు బోర్లించినట్లు ఉన్నది. శంఖువు యొక్క భూవ్యాసం 6 సెం.మీ. మరియు ఎత్తు 4 సెం.మీ. అయినచో ఆ బొంగరం యొక్క ఉపరితల వైశాల్యం కనుగొనుము. ($\pi = 3.14$ గా తీసుకో.)

30. a) $A = \{x / x \in W, x < 10\}$

$B = \{x/x$ అనేది 10 యొక్క కారణాంకం$\}$

$C = \{1^2, 2^2, 3^2, ...... 10^2\}$లు మూడు సమితులు అయితే

i) $A \cup B$ ii) $A \cap B$ iii) $A - C$ iv) $B - C$ లు కనుగొనుము.

(లేదా)

b) ఒక అంకశ్రేఢీ యొక్క మొదటి 7 పదాల మొత్తం 49 మరియు మొదటి 17 పదాల మొత్తము 289. ఆ శ్రేఢి యొక్క మొదటి 15 పదాల మొత్తము కనుగొనుము.

31. a) ఒక వ్యక్తి నిలువాటి టవర్ పై భాగం నుండి సమవేగంతో తనవైపు వస్తున్న కారును 30° నిమ్నకోణంతో పరిశీలిస్తున్నాడు. 12 సెకండ్ల తర్వాత నిమ్నకోణం 30° నుండి 60° కు మారిన ఆ స్థానం నుండి కారు టవర్ చేరుటకు ఎంతకాలం పట్టును?

(లేదా)

b) 0, 1, 2, 3 మరియు 4 అనే అంకెలతో ఏర్పడే రెండంకెల సంఖ్యలలో (ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించగా)

కింది సంభావ్యతలను కనుగొనుము:

i) ఏర్పడిన సంఖ్య 42 కంటే పెద్ద సంఖ్య

ii) ఏర్పడిన సంఖ్య 4 యొక్క గుణిజం

32. a) క్రింద ఇవ్వబడిన పట్టికలో 25 కుటుంబాలు ఆహారానికి వెచ్చించే దినసరి ఖర్చులు ఇవ్వబడినవి. ఆ దత్తాంశానికి బాహుళకంను కనుగొనండి.

| దినసరి ఖర్చు(రూ॥లో) | 100-150 | 150-200 | 200-250 | 250-300 | 300-350 |
|---|---|---|---|---|---|
| కుటుంబము సంఖ్య | 4 | 5 | 12 | 2 | 2 |

(లేదా)

b) $Cosec\theta + Cot\theta = K$ అయితే $Cos\theta = \frac{K^2-1}{K^2+1}$ అని నిరూపించుము.

33. a) $y = x^2 - x - 6$ యొక్క రేఖాచిత్రం (గ్రాఫ్) గీచి, దాని శూన్యాలను కనుగొనుము.

(లేదా)

b) 4.3సెం.మీ., 5.2సెం.మీ. మరియు 6.5సెం.మీ. భుజాలుగా కల్గిన ABC త్రిభుజాన్ని నిర్మించి, $\Delta ABC$కి సరూపంగా అనురూప భుజం $\frac{3}{5}$ భాగంగా గల వేరొక త్రిభుజాన్ని నిర్మించండి.